بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 22.9.2017 (TELUGU)**

**మీకు దేవున్ని గుర్తు చేయించు, ఎవరి సంభాషణతో మీ ధార్మిక విద్య పెరుగునో, ఎవరి ఆచరణ మీకు ప్రళయ దినమును గుర్తు చేయించగలదో అటువంటి వ్యక్తుల సమావేశములలో కూర్చోగలరు తమ పిల్లలు ఎక్కడ ఎవరి సాంగత్యములో యుంటున్నారో తల్లిదండ్రులు కూడ గమనించవలెను**

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 22.9.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

ప్రపంచములో అనేక సమావేశములు గలవు. అన్ని రకాల సమావేశములు, కమిటీలు, కలిసి కూర్చొనుట ప్రాపంచిక కార్యముల కొరకు యుండును. ఇటువంటి సమావేశములు అల్లాహ్ కొరకు లేదా అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు లేదా అల్లాహ్ తఆలా సామీప్యము కొరకు యుండవు. ప్రజల మేలు కొరకు ఏదేని సమావేశము నిర్వహించబడి కొన్ని విషయములు ఆలోచించబడినను దానికి వెనుక ప్రాపంచిక ఉద్ధేశములే దృష్టియందుండును. దేవుని ప్రీతి ఉద్ధేశ్యమై యుండదు. కాని ధార్మిక ఉద్ధేశముల కొరకు కూడ కొన్ని సమావేశములు నిర్వహించబడును. మానవులను అల్లాహ్ తఆలా సన్నిధికి చేర్చుటకు ప్రణాళికలు ఆలోచించుటకు అవి జరుగును. అల్లాహ్ తఆలా ప్రీతి పొందుటకు ప్రజలు అందులో పాల్గొందురు. ఇటువంటి సమావేశములను దేవుడు ఇష్టపడును. ఈ సమావేశముల ఫలితములు ఇహలోకములో కూడ బహిర్గతమగును. ఈ సమావేశములలో పాల్గనువారిని అల్లాహ్ తఆలా పరలోకములో కూడ కరుణించును. గృహములో లేదా బయట సమావేశము నిర్వహించినప్పుడు మేము అల్లాహ్ తఆలా ప్రీతిని పొందాలని, తమ ఆధ్యాత్మికతను ఎలా చక్కదిద్దుకోవాలని, మెరుగుపరచుకోవాలని, తమతో పాటు విశ్వాసుల స్థితిని ఎలా మెరుగుపరచుకోవాలో ప్రయత్నించవలెను. ఒక విశ్వాసుడు బాహ్యముగా ప్రాపంచిక సమావేశమైనను అందులో కూడ అల్లాహ్ తఆలాను స్మరించును. ప్రాపంచిక పనులు చేయుచు కూడ అతడు పనికిమాలిన పనుల నుండి దూరముండును.

ఈ విషయములను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలని ఒక విశ్వాసితో ఆశించబడును. సమావేశముల గురించి విశ్వాసులకు పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు బోధించెను. దుష్టత్వము, తిరుగుబాటు, పాపములతో పవిత్రమై, ప్రవక్త అవిధేయతతో తప్పించుకొంటూ దైవభీతిని అనుసరించు సమావేశములుండవలెను. కాని నేడు ముస్లిముల అధిక సమావేశములు ఇందుకు భిన్నముగా యుంటున్నవి. ముస్లిములను నాశము చేయు ప్రయత్నములలో నిమగ్నమై ముస్లిములే ప్రణాళికలు రచించుచున్నారు. అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను.

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡۤا اِذَا تَنَاجَیۡتُمۡ فَلَا تَتَنَاجَوۡا بِالۡاِثۡمِ وَالۡعُدۡوَانِ وَمَعۡصِیَتِ الرَّسُوۡلِ وَتَنَاجَوۡا بِالۡبِرِّ وَالتَّقۡوٰی ؕ وَاتَّقُوا اللّٰہَ الَّذِیۡۤ اِلَیۡہِ تُحۡشَرُوۡنَ

(అల్ ముజాదిలహ్:10) అనగా ఓ విశ్వాసులారా! మీరు పరస్పరము రహస్య సలహాలు చేయునప్పుడు, పాపము, ఎదురు దిరుగుదనము, ప్రవక్తకు అవిధేయత తెలుపు అంశములను చర్చించకుము. సత్కార్యము, అల్లాహ్‌తో

భయపడు అంశములను గూర్చి చర్చించుము. అల్లాహ్‌కు భయపడుము. అతని సన్నిధిలో మీరు ప్రోగు చేయబడుదురు.

కాని నేను చెప్పినట్లు అల్లాహ్ తఆలా ఆదేశమును ముస్లిములు విస్మరించిరి. పరస్పర విభేదము తారా స్థాయికి చేరెను. رُحَمَآءُ بَيۡنَهُمۡ విశ్వాసులు పరస్పరం ప్రేమానురాగముతో యుండుట వారి గుర్తింపని అల్లాహ్ తఆలా తెలిపెను. وَّقُلُوۡبُهُمۡ شَتّٰى వారి హృదయములు పగిలియుండునని అవిశ్వాసుల స్థితి గురించి అల్లాహ్ తఆలా తెలిపిన స్థితి మనకిక్కడ కనిపించుచున్నది. పరస్పరము, ఇతరులతో కూడ రహస్య ఒప్పందముల రూపంలో అల్లాహ్ తఆలా, అతని ప్రవక్తకు అవిధేయత వహించుచు, దైవభీతికి దూరముగా ఇక్కడ సలహాలు జరుగుచున్నవి. దైవభీతి ఇసుమంత కూడ లేదు. ఎవరి ఆస్థానములో మీరందరు చేర్చబడుదురో ఆ అల్లాహ్‌తో భయపడుమని అల్లాహ్ తఆలా బోధించుచున్నాడు. అక్కడ ప్రభుత్వములు, ధనములు, పశ్చిమ శక్తుల ఆశీర్వాదము పనికి రాదు. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశములను పాటించని, ధర్మనిష్టాపరత నుండి దూరమైన శిక్ష నుండి అక్కడ ఏ పెద్ద శక్తి రక్షించలేదు. దేవుని ఉనికిపై విశ్వాసము, నమ్మకము మాయమైనది. అల్లాహ్ తఆలా ఉనికిపై కొంచమైనా విశ్వాసము, నమ్మకమున్నచో ముస్లిం రాజకీయ నాయకుల స్థితి ఇట్లుండేది కాదు. మనము చూచుచున్నట్లు నామమాత్రపు ధర్మపండితుల స్థితి ఇట్లుండేది కాదు. ఈ కాలములో ఇటువంటి సమస్త ఆలోచనల నుండి మనము పవిత్రులగుట మన కర్తవ్యము కూడ. అల్లాహ్ తఆలా భీతి, ధర్మనిష్టాపరతను తమలో పెంచుకొనుము. అహ్మదియేతర ముస్లిములతో పరిచయమున్న వారు తమ తమ పరిధిలో ముస్లిములకు ఇట్లు సూచించవలెను. నేటి మీ స్థితి మిమ్ములను ఇతరులకు బానిసలుగా చేయడమేకాక అల్లాహ్ తఆలా శిక్షకు కూడ గురి చేయును. ఏ ప్రపంచము వెనుక మీరు పరుగెత్తుచున్నారో అది కూడ జారిపోవును. ధర్మమునైతే మీరు ముందే విడిచిపెట్టి యున్నారు. ఇప్పటికి సమయము మించిపోలేదు దైవభీతి, ధర్మనిష్టాపరతను హృయదములో కల్పించుకొనుము. లేనిచో సర్వము కోల్పోతారు.

ప్రాపంచిక సలహాల సమితులలో ఒక సమితి ఐక్య రాజ్య సమితి. కొద్ది రోజుల క్రితం దీని సమావేశము జరిగెను. అమెరికా అధ్యక్షుని ఉపన్యాసముండెను. ఈ ఉపన్యాసముతో శాంతి బదులు అల్లకల్లోలము ఏర్పడే అవకాశము ఎక్కువున్నదని పశ్చిమ విశ్లేడకురొకరు అభిప్రాయపడిరి. వారింకా స్పష్టముగా వ్రాయుచు ఈ ఉపన్యాసముతో సవూది అరబ్‌తో పాటు మరి కొన్ని ముస్లిం దేశములు సంతోషపడవచ్చును. కాని తీవ్ర నిరాశ, యుద్ధము, ఆందోళనను రేకిత్తించే ఉపన్యాసమిదని వారు ఖరాఖండిగా వ్రాసిరి. కనుక ముస్లిం పాలకులు అల్లాహ్ తఆలా ఆదేశములను గమనించుచు అన్ని రకాల పీడనము నుండి దూరముండవలెను.

ముస్లిం దేశములలో సంభవించుచున్న విషయముల దృష్ట్యా నేనీ అభిప్రాయాన్ని వెల్లడించాను. కాని మనము కూడ మన స్థితులను గమనించుచుండవలెను. జమాఅత్ అభివృద్ధి చెందు విషయమును షైతాన్ ఎన్నడు ఇష్టపడదు. షైతాన్ తన స్వభావము వలన మనలో కూడ ఆందోళన, విభేదము సృష్టించుటకు కృషి చేయుచుండును. ఒక చోట గుమికూడి కూర్చొని స్థానిక లేదా నగర జమాఅత్ వ్యవస్థ లేదా దేశ జమాఅత్ వ్యవస్థ గురించి చర్చించుకొనేవారు షైతాన్ మోసమునకు గురవుతారు. షైతాన్ సానుభూతితో దాడి చేయును. యదార్థముగా జమాఅత్ వ్యవస్థకు వ్యతిరేకులు కాని వారు కూడ ఇటువంటి సమావేశములలో చేరుతారు. ఇష్టమొచ్చిన్నట్లు గుంపులుగా ఏర్పడి ఎంతో రహస్య విషయములు మాట్లాడుకున్నట్లు, చాలా ముఖ్యమైన విషయములు చర్చించుకున్నట్లు, జమాఅత్ బాధ కలిగినవవారిగా మాట్లాడుకోవడం చాలా తప్పుడు పద్ధతి. పాపము, దౌష్ట్యము, ప్రవక్త అవిధేయత,

ధర్మనిష్ఠాపరతకు దూరమైన సంకేతములివి. ఇటువంటి సమావేశముల నుండి దూరముండుమని అల్లాహ్ తఆలా విశ్వాసులకు సూచించెను. ఒక పదవిదారునికి వ్యతిరేకంగా లేదా అమీర్‌నకు వ్యతిరేకంగా కేంద్రమునకు ఫిర్యాదు చేయగలరు, వర్తమాన ఖలీఫాకు చెప్పగలరు. అనంతరం జమాఅత్ సభ్యుల బాధ్యత ముగిసిపోను. ఏ సమస్యను ఏ విధముగా పరిష్కరించాలో వర్తమాన ఖలీఫా బాధ్యత. కాని ప్రతి ఒక్కరు దుఆ తప్పక చేయవలెను. ఒక దుఃఖముతో దుఆ చేయవలెను. అల్లాహ్ తఆలా ప్రతి దుష్టత్వమును జమాఅత్ నుండి పారదోలును గాక! శ్రామికులు జమాఅత్‌నకు సదా లభించుచుందురు గాక!

అల్లాహ్ తఆలా జమాఅత్‌నకు అభివృద్ధి ప్రసాదించిన కొద్ది షైతాన్ పన్నాగములు పన్నునను ఈ ముఖ్యమైన విషయమును ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలెను. ఆదిలోనే షైతాన్ విశ్వాసులను మోసగింతునని తెలిపి, అనుమతి తీసుకొనెను. అహ్మదియ్య జమాఅత్ వ్యతిరేకులు బహిరంగంగా జమాఅత్‌నకు విరుద్ధముగా ప్రణాళికలు రచించుచు పీడనము సృష్టించుటకు అమాయకులను, బలహీన విశ్వాసులను సానుభూతి పేరుతో ఉపయోగింతురు. కనుక ఈ విషయములో ప్రతి అహ్మది జాగ్రత్తగా యుండవలెను. ప్రతి బాహ్యాంతర పీడనము నుండి అల్లాహ్ తఆలా జమాఅత్‌ను రక్షించుగాక! పుణ్యము, దైవభీతి సమావేశములో కూర్చొనుటకు, దానిలో భామగుటకు సదా అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! పాపము, దుష్టత్వము, ప్రవక్త అవిధేయత, దైవభీతి రహిత సమావేశముల నుండి రక్షించుగాక!

విభిన్న సమావేశములు వాటి వివిధ స్థితిగతుల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పలు ఆదేశములు గలవు. వారి నిజ దాసుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశములు కూడ గలవు. వాటినిప్పుడు నేను ప్రస్తావింతును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ఏదేని సమావేశములో అల్లాహ్, అతని ప్రవక్తను అపహాస్యమునకు గురిచేయబడుచున్నచో అక్కడి నుండి వెళ్లిపొమ్ము. ఫలితముగా మీరు వారిలో పరిగణింపబడరు, చెడకు స్పష్టముగా సమాధానమివ్వగలరు.

సమావేశములో కూర్చొని తల వూపుచు ప్రజల మాటలను అంగీకరించుచు ఇది పొరపాటని గుసగులాడినా స్పష్టముగా ఖండించనిచో ఇది దాంబికమగును. ఇది విశ్వాసునికి తగదు. అల్లాహ్, ప్రవక్త లేదా సంస్థ వ్యవస్థకు విరుద్ధముగా ఏదైనా విన్నచో గట్టిగా ఖండించుట విశ్వాసుని ప్రతిస్పందన కావలెను. ఇటువంటి సమావేశములలో కూర్చొని మనసులోనే ఖండించి స్పష్టముగా ఖండించనిచో ఇది దాంబికమగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. ఒక విశ్వాసునికిది తగదు. ధర్మ విషయము, వ్యవస్థ విషయములలో పౌరుషము చూపవలెను. పౌరుషము రెండు రకాలుగా చూపవచ్చును. ఒకటి స్పష్టముగా సమాధానమివ్వగలరు లేదా ఆ సమావేశమును వీడి పోవలెను. ఈ పద్ధతినే అల్లాహ్ తఆలా సూచించగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వివరించిరి.

ఒక కథనములో ఇట్లు గలదు. ఒక అనుయాయుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనెను. ఓ దైవ ప్రవక్తా! నాకొక ఉపదేశము చేయగలరు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. దైవభీతిని అవలంభించుము, ఏదేని ఒక జాతి సమావేశములో పాల్గొన్నప్పుడు నీకు నచ్చిన విషయములు మాట్లాడుకుంట్నుచో అక్కడ నిలబడుము. అనగా తప్పుడు మాటలు, పీడనము సృష్టించు మాటలు మాట్లాడుకోగా పుణ్య మాటులు మాట్లాడుకొంటున్నచో అక్కడ నిలబడుము. నీకు నచ్చని మాటలు వారు మాట్లాడుకుంటున్నచో ఆ సమావేశము నుండి వెళ్లిపొమ్ము. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. ఒక వ్యక్తి

ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మేమెవరి సమావేశములలో పాల్గొనాలని అడిగెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరిని చూచి మీకు అల్లాహ్ గుర్తుకు వచ్చునో, ఎవరి మాటలతో మీ ధార్మిక విద్య పెరగునో, ఎవరి కర్మలతో మీకు ప్రళయ దినము గుర్తుకు వచ్చునో వారి సమావేశములలో మీరు పాల్గొనగలరు. తన సమావేశములను ఎన్నుకొనేటప్పుడు ఒక విశ్వాసి పాటించవలసిన ముఖ్యమైన నియమమిది. ప్రాపంచిక సమావేశములు విశ్వాసికి నచ్చకూడదు. ఇటువంటి సమావేశముల నుండి వెంటనే లేచి వెళ్లిపోవలెను. ఇటువైపు మనము దృష్టి సారించినచో మన పెద్దలు, మనయువకులు అనేక పాపముల నుండి రక్షణ పొందెదరు.

దుష్ట సాంగత్యములు, దుష్ట సమావేశ ప్రభావము వలన మన నవయువకులు యవ్వనములో అడుగు పెట్టగానే ఇతరులకు నష్టము కలిగించే పనులకు పాల్పడుచున్న సంఘటనలు జమాఅత్‌లో అప్పుడప్పుడు సంభవించుచున్నవి. పొరుగువారికి నష్టము చేస్తారు లేదా బాటసారులను నష్టపరుస్తారు. ఏదేని ప్రదేశమునకు వెళ్లినప్పుడు దుష్టత్వముతో నష్టము కలిగిస్తారు. జమాఅత్ సభ్యుడని తెలియగా జమాఅత్ అపనిందకు గురగును. పిల్లల సమావేశములు, సాంగత్యములను తల్లిదండ్రులు గమనించవలెను. తద్వారా మన నవయువకులు యవ్వనములో అగుడుపెట్టగానే దుష్ట సాంగత్యములు, దుష్ట సమావేశముల నుండి దూరముండగలరు. సంస్కరణ దృష్ట్యా ఉపయోగపడు పవిత్ర సమావేశములు గృహములలో స్వయముగా నిర్వహించవలెను.

దుష్ట సమావేశముల నుండి మనము సదా తప్పించుకొనుటకు, తెలియక పాల్గొనినను వాటి చెడు ప్రభావముల నుండి సరక్షితముగా యుండుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! సదా పవిత్ర సమావేశములను వెతుకుచు వాటిలో కూర్చొనువారమగుదుము గాక! ఆ సమావేశముల పవిత్రత, అల్లాహ్ తఆలా శుభము నుండి లబ్ది పొందునట్లుగా చేయుగాక! ఎల్లప్పుడు షైతాన్ దాడి నుండి రక్షించుగాక!. మనతో కరుణ, క్షమించు గుణముతో వ్యవహరించుగాక! సదా జమాఅత్, ఖిలాఫత్ వ్యవస్థతో జోడించియుంచుగాక! ప్రతి మోసగాని మోసముతో రక్షించుగాక! ఖుత్బా జుమగా చివరలో ఒక అఫ్రీకన్ అహ్మది గౌ॥ బిలాల్ అబ్దుస్సలాం ఫిలాదెల్ఫియా యు.ఎస్.ఏ గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించి, వారి సద్గుణములను తెలిపిరి.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.................................................................

.................................................................

.................................................................